# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 12 ఫిబ్రవరి,2024,పేజీలు 7


## గంజాయిస్ స్మగ్లర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

● యువతకి గంజాయినీ అలవాటు చేసి వ్యాపారం చేస్తున్న గంజాయి స్మగ్లర్లు

● పోలిసులు గంజాయిని పూర్తిగా అరికట్టాలి




**ఆసిఫాబాద్ ప్రతినిధి 11ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా గంజాయి స్మగ్లింగ్ జరుగుతుంది, గంజాయి స్మగ్లర్లు యువతను టార్గెట్ చేసి ప్రతి గ్రామంలో రాత్రి వేళలలో గంజాయిని అమ్ముతున్నారు, ఇదే వ్యాపారంగా చేసుకున్న కొంతమంది స్మగ్లర్లు మహారాష్ట్ర,ఇతర జిల్లాల నుంచి గంజాయిని తీసుకువచ్చి ఈ జిల్లాలో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. వీరి టార్గెట్ యువత, యువత ఈ మత్తునపడి ఆరోగ్యాలని పాడు చేసుకుంటున్నారు, వాంకిడి,ఆసిఫాబాద్, తిర్యాని మండలాలలో విచ్చలవిడిగా ప్రతి గ్రామంలో గంజాయి వ్యాపారం జరుగుతుంది. దీనిని పూర్తిగా అరికట్టే విధంగా పోలీసులు విద్యార్థి, యువతలో చైతన్యాన్ని నింపడానికి గంజాయి అవగాహన సదస్సులు నిర్వహించి, దీనిని పూర్తిగా జిల్లాలో అరకట్టే విధంగా చర్యలు చేపట్టాలని, గంజాయి స్మగ్లర్లని అరెస్టు చేసి జైలుకు పంపాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కోరుతుంది. ప్రతి గ్రామంలో ఈ సదస్సులు పోలీసులు నిర్వహించాలని, రేపటి తరాలని కాపాడాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నాం, గంజాయి వ్యాపారం ఇదే విధంగా కొనసాగితే గ్రామస్థాయిలో నాటకపోయే అవకాశం ఉంటుంది, దానిద్వారా విద్యార్థులు యువకులు చెడిపోయి అనేక ఆగడాలకు పాల్పడే అవకాశం ఉంటుంది, ఇప్పటికే ఈ డ్రగ్స్ తీసుకున్న యువకులు చాలామంది ఉన్నారు.వారిని గుర్తించి వారి ఆరోగ్యాలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐగా కోరుతున్నాము ఈ గంజాయి స్మగ్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకనంద్, గొడిసెల కార్తీక్,, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న నాగోబా జాతర

❖ నాగోబా దర్శానికి పొట్టెతిన భక్తులు

❖ భాన్ దేవతకు, పేర్సపెన్ దేవతలకు ప్రత్యేక పూజలు

❖ నేడే నాగోబా దర్బార్

❖ హాజరుకానున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

**ఇంద్రవెల్లి,11 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

మెస్రం వంశీయుల ఆరాధ్య దైవమైన నాగోబా జాతర వైభవంగా కొనసాగుతున్నది. మెస్రం వంశీయుల మహా పూజలతో ప్రారంభమైన నాగోబా జాతర మూడవ రోజుకు చేరడంతో జనాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాలనుండి నుండి భక్తులు తరలి వస్తున్నారు.అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తాడంతో నాగోబా ప్రాంగణంలో కిక్కిరిసిన నాగోబా



ఆలయం. చిన్న పెద్ద తేడా లేకుండా తరలివస్తున్నారు. నాగోబాకు పూజలు చేస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు.

తరువాయి 3లో



## సొంత డబ్బులతో డ్రైనేజీ శుభ్రం చేయించిన కౌన్సిలర్

**ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ పరిమి లత తన సొంత డబ్బులతో డ్రైనేజీ శుభ్రం చేయించి శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళితే ఐదవ వార్డులోని టవర్స్ కాలనీలో ఎస్సారెస్పీ సదర్ మార్ట్ కెనాల్ పక్కన గల డ్రైనేజీ చెత్తాచెదారంతో నిండిపోయింది. చెత్తతో నిండిపోవడంతో నీరు వెళ్లే మార్గం మూసుకుపోయింది. నీరు వెళ్లలేక అక్కడే నిలువ ఉండడంతో విపరీతమైన దోమలు ఆ ప్రాంతంలో తయారైనవి. దోమల ద్వారా ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి జరాలతో



బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఐదవ వార్డ్ కౌన్సిలర్ పరిమి లత తన సొంత డబ్బులు 20 వేల రూపాయలు ఖర్చుపెట్టి, ఐదు ఫీట్ల వెడల్పు 400 మీటర్ల పొడవు చెత్తతో పేరుకుపోయిన డ్రైనేజీని శుభ్రం చేయించింది. సొంత డబ్బులతో సమస్యను తీర్చిన కౌన్సిలర్ కు కాలనీవాసులు ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమం ను టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పరిమి సురేష్, పదవ వార్డ్ కౌన్సిలర్ కురుమ శ్రీనివాస్, నాయకులు మింగు రాము, కాశవేణి ప్రశాంత్, అన్వర్ ఖాన్, మింగు విశ్వ కళ్యాణ్‌లు దగ్గరుండి చేయించినారు.

## దారుణ హత్యలకు పాల్పడుతున్న దుండగులకు శిక్ష పడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

### - ఫాస్టు ట్రాక్ కోర్టు ద్వారా సత్వరమే విచారణ చేపట్టాలి

**ఖానాపూర్ రూరల్ ఫిబ్రవరి 11 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పట్టపగలే అలేఖ్య అనే అమ్మాయిని దారుణంగా హత్య చేసిన శ్రీకాంత్‌ను ఫాస్ట్ ట్రాక్ ద్వారా విచారణ జరిపి వెంటనే శిక్ష పడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గోవింద్ నాయక్ అన్నారు. నైతిక విలువలు మరిచి మహిళలను గౌరవించకుండా ఉన్మాదిగా మారి అతి దారుణంగా నరికి చంపడం హేమమైన చర్యగా అభివర్ణించారు.



ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కఠినమైన చట్టరీత్య శిక్షలు పడేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాదించాలి అన్నారు. చట్ట పరిధిలో ఫిర్యాదు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు సరైన జాగ్రత్తలు తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని,ఇటువంటి ఘటనలకు రక్షణ కవచంగా ఉండవలసిన బాధ్యత ప్రభుత్వాలపై, సభ్య సమాజంపై ఉందని అన్నారు.అలాగే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరిలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో అనుమానాస్పద స్థితిలో మరణించిన భవ్యశ్రీ, వైష్ణవి అనే విద్యార్థినిలది హత్య నా, ఆత్మహత్య నా అనే విషయాన్ని నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నిందితులైన హాస్టల్ వార్డెన్ పై,ఆటో డ్రైవర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోని,దోషులు ఎంతటివారైనా సరే ఉపేక్షించకుండా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- బడ్జెట్లో తీరని అన్యాయం
- గత ప్రభుత్వ ఆనవాయితీగనే కొనసాగింపు
- స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ మెస్ చార్జీలపై స్పష్టత కరువు
- యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు శూన్యం
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 11 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించి తీవ్ర అన్యాయం చేసిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ నిరసన వ్యక్తం చేయడం జరిగింది, అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8% మాత్రమే నిధులు కేటాయించిందని, అంటే విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించిందని గత బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 2296 కోట్లు విద్యా రంగానికి పెంచారని మొత్తం బడ్జెట్ తో పోలిస్తే కేవలం1.31 శాతం మాత్రమే పెంచారని, చాలా తక్కువ బడ్జెట్ అని ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్యా మాత్రం అభివృద్ధి కాదని ,కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి కేటాయించింది 500 కోట్లు మాత్రమేనని దానితో ఎలా వీటిని నిర్వహిస్తారని,రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలో దెబ్బతిన్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు,ఖాళీల భర్తీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని,ప్రతి యూనివర్సిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారని,ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని,కానీ యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించారని, రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్సిటీ లకు కనీసం నిర్వహణకు కూడా నిధులు చాలవని,పాఠశాల, విద్యారంగంలో ఖాళీల భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలో నూతన భవనాలు,లైబ్రరీ మూత్రశాలలు,మౌలిక సదుపాయాల కోసం ఈ నిధులు సరిపోవని, గురుకులాల నిర్మాణం కోసం కేటాయించిన 1546 కోట్ల రూపాయలు కూడా సరిపోవని, 800 కు పైగా గురుకులాలకు సొంత భవనాలు లేవని,ఉన్న గురుకులాలు కూడా సరైన మౌలిక సదుపాయాలు లేవని, వాటిపై దృష్టి సారించాలని,ఈ బడ్జెట్లో గత ఆరేళ్ల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 7200 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని,వాటి విడుదల కోసం నిధులు కేటాయించాలని,గురుకులాలు, కేజీబీవీలు,సంక్షేమ వసతి గృహాలకు గత సంవత్సరం నుండి మెస్ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని,వాటి నిధుల గురించి కూడా ప్రస్తావనలేదని, అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15% నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి కేవలం 7.8% నిధులు మాత్రమే కేటాయించారని,వెంటనే నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వివరాలు డిమాండ్ చేస్తుందని, లేని పక్షంలో విద్యార్థులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి రావి శ్రీనివాస్

**చింతలమానేపల్లి,11 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా మంజూరు అయిన 60 లక్షల రూపాయలు పలు సీసీ రోడ్ల పనులను ఆదివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనె గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు కొమురం కనకయ్య, సీనియర్ నాయకులు జునగరి శేఖర్, కొండు శంకర్, బోరుకుటు వెంకన్న, అదిలాబాద్ పార్లమెంట్ సిర్పూర్ కోఆర్డినేటర్ ప్రవీణ్, రౌతు శంకరయ్య, పలువురు మాజీ సర్పంచుల,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అడవి పంది దాడిలో
# ఇద్దరికి గాయాలు

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని జీడిపల్లె గ్రామ శివారు ప్రాంతంలో వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం అడవి పంది దాడిలో హనుమంతు,కుమారి రమేష్లు గాయాలపాలయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి.బోథ్ పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు తమ పంటపొలంలో మక్కాపంటకు నీళ్లు పెడుతున్న సమయంలో అడవి పంది ఒక్కసారిగా వారిపై దాడికీ పాల్పడింది. ఈ దాడిలో రమేష్కు స్వల్ప గాయాలవగా,హనుమంతుకు తీవ్ర గాయాలైయ్యాయి.వెంటనే ఒకరికి బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా హనుమంతును నిర్మల్కు తరలించి చికిత్స అందిస్తున్నారు .

# ప్రశాంతంగా ముగిసిన గురుకుల పరీక్ష

- పరీక్ష కేంద్రాలకు పరుగులు తీసిన విద్యార్థులు



**ఖానాపూర్ రూరల్ ,ఫిబ్రవరి 11 ,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గురుకుల పరీక్ష ఖానాపూర్ లో ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థులు సరిగా పరీక్ష కేంద్రం చిరునామా తెలుసుకోక మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలకు పోవలసి ఉండగా, మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలకు వచ్చినారు. పరీక్ష నిర్వాహక సిబ్బంది హాల్ టికెట్ చూసి వారిని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలకు వెళ్లవలసిందిగా చెప్పినారు. సమయం తక్కువ ఉండడంతో ఈ పరీక్ష కేంద్రం నుండి ఆ పరీక్ష కేంద్రానికి పరుగులు పెట్టినారు. ఖానాపూర్ వాస్తవ్యులు కొందరు వారిని ద్విచక్ర వాహనాలపై తీసుకువెళ్లి మాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల వద్ద వదిలి పెట్టినారు. రెండు పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసినారు. పరీక్షలలో ఎటువంటి అవాంతరాలు ఎదురుకాలేదని, పగడ్బందీగా పరీక్షలు నిర్వహించినమని రెండు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెన్స్ తెలిపినారు.

## ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో
# ఆదర్శ వివాహం

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆర్య సమాజంలో ఆదివారం డాక్టర్ అయోధ్య రామయ్య,నరసయ్య,అడ్వకేట్ నటేశ్వర్ ఆధ్వర్యంలో కులాంతర వివాహం జరిపించారు.కర్ణాటక రాష్ట్రం



బెంగళూరుకి చెందిన అమ్మాయి కళ కు,తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లా చెన్నూరు కి చెందిన అబ్బాయి రాకేష్ కు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో పరిచయం ఏర్పడి, ప్రేమగా మారి వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుని,మంచిర్యాల ఆర్య సమాజ్ ను సంప్రదించారు. స్థానిక ఆర్య సమాజ్ వారు స్పందించి వారికి ఆదివారం వివాహం జరిపించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, నాగరాజ్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



సూర్య
సోమవారం 12 ఫిబ్రవరి , 2024

# వైభవంగా కొనసాగుతున్న నాగోబా జాతర

- నాగోబా దర్శానికి పోట్టెతిన భక్తులు
- భాన్ దేవతకు, పేర్సపెన్ దేవతలకు ప్రత్యేక పూజలు
- నేడే నాగోబా దర్బార్
- హాజరుకానున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- భాన్ దేవత,పర్సాపెన్ దేవతలకు ప్రత్యేక పూజలు





( మొదటి పేజీ తరువాయి )

ఆదివారం మెస్రం వంశీయులు భాన్ దేవతకు,పర్శపెన్ దేవతలకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ముందుగా గోవడ్ నుండి మెస్రం వంశం పెద్దలు కోడళ్ళతో కలసి మెస్రం వంశీయుల సంస్కృతి సంప్రదాయాల ఆధారంగా డోలు, తూడం , పెప్రే ,కలికొమ్ వాయిద్యాల నడుమ భాన్ దేవత వద్దకు చేరుకున్నారు.అనంతరం మెస్రం వంశీయుల అల్లుళ్ళ,కోడళ్ళు మర్రి చెట్టు వద్ద ఉన్న కోనేరు నుంచి పవిత్ర జలం తీసుకొచ్చి భాన్ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మెస్రం వంశీయులు కుల పెద్దయిన పేర్శపెన్ కు కటోడా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పేర్సపెన్ పూజా కొరకు ప్రత్యేకంగా ఇంటి నుండి తయారు చేసి తీసుకొచ్చిన (సేశా) తో నైవేద్యంగా తయారుచేసి పెర్సపెన్ దేవతకు సమర్పిస్తారు.

### నేడే నాగోబా దర్బార్..

గిరి పుత్రుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి ఏటా నాగోబా దర్బార్ నిర్వహిస్తారు.నేడు నిర్వహించే నాగోబా దర్బార్ కు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పలువురు ప్రజా ప్రతినిధిలు,జిల్లా అధికారులు హాజరవుతున్నట్లు నాగోబా దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.అయితే ప్రతి ఏటా గిరి పుత్రుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పడమే తప్ప చేయటంలో విఫలమవుతున్నట్లు పలువురు గిరిజనులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కెస్లాపూర్ నాగోబా మందిర నిర్మాణానికి అన్ని విధాలా సహకరించిన నూతన ప్రభుత్వ మంత్రులు ఈ ప్రాంత ఆదివాసీలకు కెస్లాపూర్



అభివృద్ధి పనులకు ఎంతవరకు సహకరిస్తారని ప్రజల్లో అలజడి నెలకొంది.



## పలు అభివృద్ధి పనులకు
# శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**కడం,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అంబారిపేట, పాండ్వాపూర్, పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, కొండూకురు, కన్నాపూర్, కడం, గ్రామాలలో సిసి రోడ్డు పనులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు,నీటి,



కరెంటు సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్, యువజన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,వాజిద్ ఖాన్, నరేందర్ రెడ్డి,సత్యనారాయణ,కట్ల సాగర్, గొల్ల వెంకటేష్, భూషణ్, బబ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాల్‌లో
# ఘనంగా బోనాల పండగ



**సోన్, ఫిబ్రవరి 11 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గంజాల్ గ్రామంలో ఆదివారం చలి బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బాజా భజంత్రీల నడుమ గోదావరి నది నుండి తీసుకొచ్చిన జలాలతో గ్రామ దేవతలను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్త కుండలో తయారుచేసిన నైవేద్యాన్ని పసుపు ఆకులో అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మ తల్లికి నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సందుగారి లావణ్య నవీన్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఫక్రుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ గంగయ్య, ముత్తన్న, లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.




# రాష్ డ్రైవింగ్. సైలెన్సర్ బిగించి నడుపుతే కఠిన చర్యలే

## - సీఐ.అల్లం నరేందర్

**లక్షెట్టిపేట,11 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో ఆదివారం పోలీస్ ఆధ్వర్యంలో. వాహనదారులకు . కౌన్సిలింగ్ డ్రైవింగ్. సైలెన్సర్ బిగించి నడుపుతే కఠిన చర్యలే. సీఐ అల్లం నరేందర్ వాహనాలు నడిపే ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలే తీసుకోవడం జరుగుతుందని సీఐ నరేందర్ వాహనదారులు సూచించారు. పట్టణంలో రాష్ డ్రైవింగ్, వివిధ రకాల సైలెన్సర్లని బిగించి నడుపుతున్న వాహనాలతో పాటు వాహనదారులను పట్టుకొని స్టేషన్ కి తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మైనర్ వ్యక్తులకు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే మైనర్ తో పాటు ఓనర్ పై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని, రాష్ డ్రైవింగ్ చేసిన, బారి సౌండ్ వచ్చే సైలెన్సర్ బిగించి రోడ్లపై తిరిగిన ఐపిసి 279 సెక్షన్ ప్రకారం వాహనం సీజ్ చేసి కోర్టుకు పమించడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే సమయంలో వాహన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని, వాహనాలు ఇతరులకు ఇచ్చే సమయంలో వారికి లైసెన్స్ ఉందో లేదో చూసుకొని లైసెన్స్ ఉన్నవారికే వాహనాలను ఇవ్వాలన్నారు. ముఖ్యంగా తల్లితండ్రులు వాహనాలను పిల్లలకు ఇచ్చే సమయంలో జాగ్రత్త వహించి లైసెన్సు ఉంటేనే ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో . ఎస్సై లక్ష్మణ్, ఎస్సై-టు రామయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య

సోమవారం 12 ఫిబ్రవరి , 2024

## విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

### -పీడీఎస్యు జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్




**భైంసా,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యు)అధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం పీడీఎస్యు జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్ మాట్లాడుతూ గతంలో విద్యారంగం బలోపేతం కోసం కృషిచేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటాయించిన రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత నుండి వైదొలగి కేవలం1.5 శాతం పెంపుతో గొప్పలు చెప్పుకొంటున్నదని విమర్శించారు.అంతేకాకుండా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ,రియంబర్స్మెంట్ నిధులు ఇంకా విడుదల కాలేదనీ అన్నారు.వెంటనే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి ప్రొఫెసర్ కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం విద్యారంగానికి రాష్ట్రబడ్జెట్లో 30% శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనియెడల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల నిరసన సెగకు గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్యు జిల్లా నాయకులు రాజారాం గంగరాజు,నాయకులు మనోజ్,బాబాన్న,రుద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు తలల దూడ జననం

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**



సోనాల మండలంలోని కోట (కె) గ్రామ నికి చెందిన ఒక రైతు ఆవు ఆదివారం రెండు తలల దూడకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళ్తే బోథ్ వెటర్నరీ డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతు, దూడకు జన్మనివ్వడంలో ఒక అవు ఇబ్బంది పడుతుందని తనకు సమాచారం రావడంతో అక్కడ కు వెళ్లి అవు కు ఆపరేషన్ చేసి దూడను బయటకీ తీయడం జరిగిందని, కాని పుట్టిన కొద్దిసేపటికే అది చనిపోయిందని ఆయన తెలిపారు. ఇలాంటి దూడలు అపుడపుడు జన్యు లోపంతో పుడతాయని, పుట్టిన ఇవి బ్రతకవని తిలిపారు.రెండు తలల దూడ పుట్టిందన్న విషయం తెలియడంతో పరిసర ప్రజలు వచ్చి ఆసక్తిగా చూశారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత ముగ్గురిపై కేసు నమోదు

**బెజ్జూర్,ఫిబ్రవరి11,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూరు మండలంలోని మొగవెల్లి గ్రామంలో పక్కా సమాచారం మేరకు బెజ్జూర్ ఎస్ఐ విక్రమ్ ఆదివారం 20 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు.బెజ్జూర్ నుండి మహారాష్ట్రకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా తరలించడానికి ముగవెల్లి గ్రామంలోని ఒకరి ఇంటి వద్ద సిద్ధంగా ఉంచిన బియ్యాన్ని పట్టుకొని వాటిని స్వాధీన పరుచుకొని నిందితుడు నౌషద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.అలాగే ఎల్కపల్లి గ్రామానికి చెందిన కేశెట్టి శ్రీనివాస్ ఇంట్లో మహారాష్ట్రకు తరలించడానికి సిద్ధంగా ఉంచిన తొమ్మిది క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకొని వాటిని స్వాధీన పరుచుకొని అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,మినీ పోలీస్ మహేష్ పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా శక్తి సమ్మేళనం




**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాకేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం మహిళా శక్తి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీకి చెందిన అక్కాచెల్లెల్లు శ్రీవిద్య, రమాదేవి భరతనాట్య నృత్య ప్రదర్శనతో అలరించారు. అంతకుముందు పలువురు వక్తలు తమ ప్రసంగాలు చేశారు. మహిళా శక్తి సమ్మేళనం నిర్వహించడం గర్వకారణమన్నారు. ఇందులో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ పట్టణ కమిటీ ఎన్నిక



**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

టీఎన్జీవో భవనంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్మల్ పట్టణ కమిటీ ఎన్నికను నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కే.వెంకటస్వామి హాజరవ్వడం జరిగింది, ఈ సందర్భంగా నిర్మల్ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడిగా బుధవార్ పేట్ కి చెందిన కత్తి నవీన్ , ప్రధాన కార్యదర్శిగా మంజులాపూర్ కి చెందిన జైల లింగయ్య, కోశాధికారిగా కురున్నపేట్ కి చెందిన నల్లూరి చందు, ఉపాధ్యక్షుడిగా గొల్లపేటకి చెందిన సింగారి అభిలాష్, సంయుక్త కార్యదర్శిగా వైయస్సార్ కాలనీకి చెందిన సుంకే ప్రశాంత్ , లీగల్ అడ్వైజర్‌గా ఆర్ రత్నంలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోళ్ళ వెంకటస్వామి మాట్లాడుతు నూతన పట్టణ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు పట్టణంలోని వాడులలో వార్డు కమిటీలు కూడా పూర్తి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లాఎలక్షన్ అధికారులు ఏ .రాజేశ్వర్, పి .రాజేశ్వర్, వెలమల ప్రభాకర్, అంబకంటి ముత్తన్న, వ్యవహరించారు,

## సర్పంచును సన్మానించిన ఉపాధ్యాయ సంఘం సభ్యులు

**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల పదవి విరమణ పొందిన నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామ సర్పంచ్ కొప్పుల గంగయ్యను స్థానిక ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం ఆదివారం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. మాజీ ఎంపీపీ సాద సుదర్శన్ మాట్లాడుతూ విద్యావంతులుగా ఉన్న ప్రాంతం ఎల్లప్పుడూ అభివృద్ధి పథంలో ఉంటుందని దీనికై ఉద్యోగుల సంఘాలు నిర్వహించే సామాజిక చైతన్య కార్యక్రమాలు మరింత తోడ్పాటు అందిస్తాయని తెలిపారు.



## ప్రశాంతంగా ఐదో తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహించిన ఉపాధ్యాయులు



**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 11 సూర్య మేజర్ న్యూస్**

సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ ప్రభుత్వ గురుకులాల్లో ఐదవ తరగతి అడ్మిషన్ల కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా పూర్తయంది. బెల్లంపల్లి పట్టణంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పాఠశాలల సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్యే పిఏ కొడుకు వివాహానికి హాజరైన ఓ బి సి చైర్మన్ బండి ప్రభాకర్



**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 11 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిఏ ప్రసాద్ కొడుకు వరుణ్ కుమార్ పెండ్లి హైదరాబాదులోని ఫంక్షన్ హాల్ కు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ టిపిసిసి స్టేట్ ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు మునుమంద రమేష్ ఓబిసి కో చైర్మన్ బండి లక్ష్మణ్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఆరకొండ మొండి ఎస్సీ సెల్ స్టేట్ సెక్రెటరీ జమ్మికుంట విజయ్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాద్రిపేట్లో మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

వెంకటాద్రిపేట్ లో మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొజ్జ సుదర్శన్, ఉపాధ్యక్షుడిగా కూన పోశెట్టి, ప్రధాన కార్యదర్శిగా మంగ్లారపు ప్రసాద్ బాబు, కోశాధికారిగా గొజ్జ బాబు, దేవాదాయ శాఖాధికారిగా కూన చంద్రకాంత్,సంయుక్త కార్యదర్శిగా కూన శివకుమార్, సలహా సభ్యులుగా చుక్క సహదేవ్, కూన ప్రకాష్, కూన నరేందర్, కూన రాజన్న, ఎలిశెట్టి చిన్నయ్య ఎన్నికయ్యారు.



## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి



**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 56 వర్ధంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇందులో జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, నాయకులు అయ్యన్నగారి భూమయ్య, సామ రాజేశ్వర్ రెడ్డి, రావుల రామ్ నాథ్, శ్రీరామోజు నరేష్, అయ్యన్నగారి రాజేందర్, పంతికే ప్రకాష్, రచ్చ మల్లేష్, హనుమంత రాజు తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో బిజెపి బూత్ కమిటీ సమావేశం నిర్వహణ

**భైంసా,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశానుసారం భైంసా పట్టణంలోని వార్డ్ నెంబర్ 10,బూత్ నంబర్ 132 లో బూత్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమ పథకాల గురించి,గత పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనుల గురించి విస్తారంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాల్సిందిగా శపథం చేయడం జరిగింది. భారతదేశానికి సనాతన ధర్మం గురించి,భారతీయ సంస్కృతి సంప్రదాయాల గురించి చాటిచెప్పే ప్రధాని నరేంద్ర మోడీ దొరకడం అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ బైసా పట్టణ అధ్యక్షులు బాలాజీ సూత్రావే,10వ వార్డు కౌన్సిలర్ రావుల సువర్ణ పోశెట్టి,నారాయణ,ఓబీసీ మోర్చా పదాధికారులు గంగాధర్,మోహన్ బచ్చువార్,తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**కడం,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అంబారిపేట, పాండ్వాపూర్, పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, కొండూకురు, కన్నాపూర్, కడం, గ్రామాలలో సిసి రోడ్డు పనులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు,నీటి, కరెంటు సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్, యువజన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,వాజిద్ ఖాన్, నరేందర్ రెడ్డి,సత్యనారాయణ,కట్ల సాగర్, గొల్ల వెంకటేష్, భూషణ్, బబ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి.సి.సి సింగరేణి పాఠశాల 46వ వార్షికోత్సవం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్:**



సి.సి.సి. నస్పూర్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం 46 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జీఎం. బి సంజీవరెడ్డి. ముందుగా 5 లక్షల రూపాయల వ్యయంతో సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన మినీ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్పోర్ట్స్ & గేమ్స్ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్





బి సంజీవరెడ్డి మాట్లాడుతూ 46 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థితికి చేరుకున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులతో మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అలాగే, సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రాధా కుమారి , ఎస్ ఓ జిమ్, రఘు కుమార్ , వారి సతీమణి లక్ష్మీ , పాఠశాల కరస్పాండెంట్ ఏ రాజేశ్వర్ , ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ మూర్తి , పూర్వ విధ్యార్ధి సంఘం, అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు , సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను స్వాగతించిన ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు అంజద్ షేక్

**నిర్మల్,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సంబంధించినటువంటి వార్షిక బడ్జెట్లో విద్య రంగానికి 21.389 కోట్ల రూపాయలు కేటాయించడంపై నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్



ఇండియా నిర్మల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజద్ షేక్ హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తుందని, గత ప్రభుత్వాలు కేవలం కమిషన్లకు కక్కుర్తిపడి వేలకోట్ల రూపాయలు విద్య రంగానికి కేటాయించి వాటిని విద్యారంగానికి ఖర్చు చేయడంలో విఫలమయ్యాయని అన్నారు. ఈ విద్యా సంవత్సరం మాత్రమే కాకుండా గత రెండు విద్యా సంవత్సరాలుగా ఇంటర్, డిగ్రీ,పీజీ మరియు స్పెషలైజేషన్ కోర్సుల వారీగా 5వేల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ లు,ఫీజు రియంబర్స్మెంట్ మొండి బకాయిలు ఉన్నాయని,రాష్ట్ర విద్యాశాఖ అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని లబోదిబోమంటున్న ప్రైవేటు కాలేజీలను,వాటిలో చదివే విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. జనరంజక ప్రభుత్వంలో బాధ్యతగల బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం,తెలంగాణ చరిత్రలో కాంగ్రెస్ యే అని నొక్కి చెప్పారు.

## అర్ధాంతరంగా నిలిచిపోయిన రాముని చెరువు అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేపించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్



**మంచిర్యాల,11 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువును 3.5 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి సుందరీ కరణ పనులు గత మూడు నెలలుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేపించే విధంగా కృషి చేయాలని గౌరవ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకి రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం అందజేయడం జరిగినది. చెరువులో పేరుకుపోయిన దుర్గంధ పూరిత వాసన వెదజల్లుతున్న మట్టిని వెంటనే పూడిక తీయాలని, హైటెక్ సిటీ ,జాఫర్ నగర్ నుండి వస్తున్న మురుగునీటిని చెరువులో కలవకుండా చేయాలని, హైటెక్ సిటీ వైప్ ఉన్న చెరువు కట్టను కూడా అభివృద్ధి చేయాలని, కట్టపైన పోచమ్మ గుడి మూల మలుపు వద్ద మరో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయాలని,వాకర్స్ సౌకర్యార్థం కట్ట పైన ఒక రీడింగ్ రూమ్‌ను , కట్టపైన మరుగుదొడ్లు , కట్టపైన మంచినీటి సౌకర్యం , చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి పనులను వెంటనే , చిల్డ్రన్స్ పార్కులో యోగ, మెడిటేషన్, ధ్యానం చేసుకోవడానికి ఒక ఫ్లాట్ ఫాం ఏర్పాటు చేయాలని కట్టపైన వాకర్స్ ఎదుర్కొనే సమస్యలను కూడా పరిష్కరించే విధంగా కృషి చేయాలని మంచిర్యాల పట్టణ ప్రజలకు ఆహ్లాదపరిచే విధంగా రాముని చెరువు ను తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేకి అందజేసిన వినతి పత్రములు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరినారు. రాముని చెరువు అభివృద్ధి సుందరీ కరణ పనులను త్వరితగతిన పూర్తి చేపిస్తానని సానుకూలంగ స్పందించిన ఎమ్మెల్యేకి వాకర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు,ఉపాధ్యక్షులు,జాయింట్ సెక్రెటరీస్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## భైంసా ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆస్పత్రిగా మార్చేందుకు పాటుపడతా -ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ఏరియా హాస్పిటల్ ని జిల్లా ఆసుపత్రిగా మార్చేందుకు ఇటీవల హెల్త్ మినిస్టర్ ను భేటీ అవ్వడం జరిగిందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం భైంసా ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రిలో మూడు ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేయడంతో పాటు,లాప్రోస్కోపిక్ అందుబాటులో ఉంచుతామన్నారు. మానవత్వంతో, వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కొత్తగా నియామకమైన ఏడుగురు డాక్టర్లకు సూచించారు. గత విషయాలు పక్కనబెట్టి,పేదలకు వైద్య సేవలు అందించడం లక్ష్యంగా హాస్పిటల్లో 8 అవుట్ పేషెంట్ గదులు ప్రైవేట్ హాస్పిటల్ కు దీటుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నిధులు ఇవ్వకుంటే అవసరమైతే తన ఫండ్,దాతల సహకారంతో ఆసుపత్రిని అభివృద్ధి పరుస్తామన్నారు. 43 లక్షల రూపాయలతో ఏరియా హాస్పిటల్ లో ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. వైద్యులు ఆసుపత్రికి వచ్చిన రోగులను ప్రేమతో పలకరించాలని మానవత్వంతో వైద్య సేవలు చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా కొత్తగా నియామకమైన వైద్యులు శృతి, రజనీకాంత్, దయానంద రెడ్డి, నరేష్, శ్రీకాంత్ లను సన్మానించారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు దీప సోలంకే భీమ్రావు పటేల్,వైస్ చైర్మన్ సాగరబాయి రాజన్న,ఎంపీపీ అబ్దుల్ రజాక్,ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కాశీనాథ్,వైద్యులు అనిల్,కైలాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అరవింద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం



జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ఆధ్వర్యంలో దక్షిత ఇన్సూరెన్స్ సంస్థ సహకారంతో ఆటో వాహన భీమా అందించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, రమణా శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, జిల్లా రవాణా అధికారి కిష్టయ్య, దక్షిత ఇన్సూరెన్స్ సంస్థ చైర్మన్ సుధాకర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆటో వాహన బీమా కార్యక్రమం రాష్ట్రంలోని మొదటిసారిగా చేపట్టడం, ఇందు కొరకు మంచిర్యాల శాసనసభ్యులు, దక్షిత బీమా సంస్థ కృషి అభినందనీయమని అన్నారు. ప్రభుత్వంలో ప్రైవేట్ వారికి ధీమా అందుబాటులో ఉంటుందని, ఉదయం నుండి రాత్రి వరకు ఆటో రిక్షా కార్మికులు నిరంతరాయంగా పనిచేస్తారని, ఈ క్రమంలో ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు సైతం బీమా సౌకర్యం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే కుటుంబాల రక్షణకు బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి ఆటో నడుపరాదని, సురక్షిత డ్రైవింగ్ చేయడం ద్వారా మనం, మన కుటుంబం సురక్షితంగా ఉంటుందని, వాహన బీమా మంచి ఆలోచన అని, ఆటో డ్రైవర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి పాలసీ విలువ 8 వేల



రూపాయలు ఉంటుందని, ఆటో యజమాని డ్రైవర్ గా ఉన్నట్లయితే 15 లక్షల రూపాయలు, డ్రైవర్ ప్రత్యేకంగా ఉంటే రెండు లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని, కార్మికుల సంక్షేమం కొరకు, పేదలకు, మధ్యతరగతి వారికి ఇన్సూరెన్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి భీమాకు నియమ నిబంధనలు ఉంటాయని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని, జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని, తమ వెంట ఫిట్నెస్ పర్మిట్, సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఆటో డ్రైవర్లకు 12 వేల పాఠశాల రాయితీ ఉంటుందని, విద్య, వైద్యం, సంక్షేమం దిశగా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆటో వాహన భీమా కొరకు 1 వేయి 650 దరఖాస్తులు వచ్చాయని, 300 పాలసీలు సిద్ధంగా ఉన్నాయని, నియోజకవర్గంలో 3 వేల 210 ఆటోలు ఉండగా వారం రోజుల లోగా 600 పాలసీలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆటోలకు



బీమా పరిమితి పూర్తి కాకుండా పున రుద్ధరించుకోవాలని, అర్హత గల ఆటో డ్రైవర్లకు ఉచితంగా లైసెన్స్ అందిస్తామని, వారి కుటుంబ భద్రత కోసం ప్రభుత్వం తరపున ప్రమాదం జరిగితే కార్మిక శాఖ ద్వారా 6 లక్షల రూపాయల పరిహారం వస్తుందని, మద్యం సేవించి వాహనం నడుపకుండా కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్ల పై ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తిస్తుందని, నిరుపేదలకు మొదట ప్రాధాన్యత ఇస్తూ పార్టీలకు అతీతంగా భీమా అందిస్తామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కొరకు అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ చైర్మన్లు ఉప్పలయ్య, ఎస్.వేణు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఆటో యూనియన్ నాయకులు సుధాకర్, సంబంధిత అధికారులు, ఆటో యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

- ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె
- గ్రామీణ భారత్ బందు జయప్రదం చేయండి.
- పైళ్ల ఆశయ్య ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు



**మంచిర్యాల 11 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**
ప్రజా సంఘాల సమావేశం మంచిర్యాల పట్టణంలో ఆదివారం సంకె రవి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పైళ్ల ఆశయ్య ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతంగా సమస్యలను గాలికి వొదిలేసింది.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్,కార్పొరేట్,పెట్టుబడుదరులకు ధరదత్తాం చేస్తూ వారికి అనుగునంగా కార్మిక చట్టాలను తెస్తుంది. బీజేపీ అధికారంలోకి వస్తే సం,,నికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మారి నిరుద్యోగులను మోసం చేసింది.రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, ఉపాధి హామీ పనులు ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పిస్తూ, రోజుకి ఆరు వందలు కూలీ చెల్లించాలి.ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ అన్ని గ్రామాల్లో,వార్డుల్లో, పట్టణాల్లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వరి మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి, దూలం శ్రీనివాస్ ఎస్సికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు, గోమాస అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, దేవదాసు డివైఎఫ్.వై జిల్లా ఉపాధ్యక్షులు,బోడేంకి చందు చేతి వృత్తి దారుల సంఘం జిల్లా కన్వీనర్, సభ్యులు రాజేశం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ సోషల్ మీడియా

# వారియర్స్ పై కేసు నమోదు

### - ఎస్సై పి చంద్రకుమార్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు కార్యకర్తలు బెల్లం అశోక్, వికాస్ విక్కీలపై కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ ఎస్సై పి చంద్రకుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ బెల్లం అశోక్, వికాస్ విక్కి లు వాట్సాప్ గ్రూప్, ఫేస్బుక్ ఖాతాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చెప్పుల దండవేసి ఉన్నటువంటి ఫోటోలు షేర్ చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఇతరులను అవమానపరిచే విధంగా లేదా రెండు వర్గాలకు, రెండు పార్టీలు చెందిన వ్యక్తులను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేసిన సోషల్ మీడియాలో పోస్ట్ లు చేసిన, శాంతి భద్రతలకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.

